06ATP27_06ATP27.qxd 17-10-2025 PM 10:37 Page 1



## భూమి ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

### వివిధ అంశాలను వివరించిన భూసార పరీక్షా కేంద్రం ఏవోలు

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త



విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సాయిల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా7, 8, 9 ,11 వ తరగతి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భూసార పరీక్షా కేంద్రం ఏవో పి.శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సాయిల్ శాంపుల్ కలెక్షన్, సాయిల్ శాంపుల్ టెస్టింగ్, జనరేషన్ ఆఫ్ సాయిల్ హెల్త్ కార్డ్స్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. భూసార పరీక్ష కేంద్రం నుండి వచ్చిన ఏవో బి.ఆర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సాయిల్ హెల్త్ కార్డు పోర్టల్, మొబైల్ అప్లికేషన్, నేల ఆరోగ్యం, వ్యవసాయంలో దాని ప్రాముఖ్యత, సేఫ్ హ్యాండ్లింగ్ ఆఫ్ కెమికల్స్ గురించి విద్యార్థులకు వివరించారు. భూసార పరీక్ష కేంద్రం ఏవో నివేదిత మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల గురించి, విశ్లేషణ పద్ధతుల గురించి భారీ, సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి రామ కృష్ణుడు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మల్లికార్జున, స్కూల్ ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సాయిల్ హెల్త్ గురించి వివరిస్తున్న దృశ్యం

## కోరం లేక వాయిదా పడిన మండల సర్వసభ్య సమావేశం

### ఎంపీపీ, ఎంపీటీసీ ఒక సర్పంచ్ మాత్రమే హాజరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త




సమావేశానికి అధికారులు తప్ప ప్రజా ప్రతినిధులు హాజరుకాని దృశ్యం

ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం కోరం లేక అర్ధంతరంగా వాయిదా పడింది. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ ఎం. నరసింహులు అధ్యక్షతన ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం ప్రారంభంకాగా కోరంకు సరిపడా ఎంపిటిసిలు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని శనివారం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎంపీడీవో ప్రకటించారు. సమావేశానికి నింబగల్లు ఎంపీటీసీ సభ్యుడు ఈశ్వర్ బాబుతో పాటు ప్రజా ప్రతినిధుల్లో షేక్షానుపల్లి గ్రామ సర్పంచ్ లింగన్న మాత్రమే హాజరు కావడం విశేషం. అధికారులు సైతం మందకొడిగా హాజరుకాగా గత్యంతరంలేని పరిస్థితుల్లో సమావేశాన్ని వాయిదా వేయాల్సి వచ్చింది. కాగా శనివారం జరిగే సమావేశానికైనా ఎంపీటీసీలు హాజరవుతారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## ఇల్లు కోల్పోయిన బాధితులు మంత్రికి వినతి

మడకశిర టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త



మంత్రికి బాధితులు మొరపెట్టుకుంటున్న దృశ్యం

రైల్వేలైన్ నిర్మాణం కోసం ఇల్లు పోగొట్టుకున్న బాధితులు కేంద్రమంత్రి సోమన్నను తమకు న్యాయం చేయాలని కోరారు. శుక్రవారం రైల్వే లైన్ నిర్మాణ పనులను పరిశీలించడానికి హిందూపురం రోడ్డు మైనార్టీ కాలనీ వద్ద పరిశీలిస్తూ ఉండగా మైనార్టీకాలనీకిచెందిన మహిళలు మంత్రిఎదుట తమగోడును వెల్లబోసుకున్నారు. గతసంవత్సరక్రితం వచ్చిన సందర్భంగాకూడా మంత్రికి ఇల్లు కోల్పోయినవారికి పునరావసం కల్పించాలని కోరుకొన్న ప్రయోజనం లేకపోవడంతో మరోమారు మంత్రికి ఈ సందర్భంగా విన్నవించారు అయితే మంత్రి జిల్లా ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా బాధితులకు న్యాయం చేయాలని సూచించి వెళ్లిపోయారు అయితే బాధితులు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేశారు ఫోన్లో మాట్లాడుకుంటూ వెళ్లిపోతున్నారే తప్ప తమ సమస్యను పరిష్కరిస్తామని పూర్తిస్థాయిలో హామీ ఇవ్వలేదని ఆవేదన చెందారు.

## మడకశిరలో జర్నలిస్టుల నిరసన

మడకశిర టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త



పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ఆర్డీఓకు వినతి పత్రాన్ని జర్నలిస్టులు అందజేశారు.

మడకశిరలో శుక్రవారం సాక్షి పత్రిక పై పోలీసుల వేధింపులను ఖండిస్తూ జర్నలిస్టులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. హైదరాబాద్ లోని సాక్షి ప్రధాన కార్యాలయంలోకి పోలీసులు వెళ్ళి, ఎడిటర్ ధనుంజయ రెడ్డికి నోటీసులిచ్చి వేధించడాన్ని జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. నకిలీ మద్యం కేసులో సాక్షి పత్రిక నిజ నిజాలు బయటికి తీసి ప్రజలకు తెలియజేయడం తప్పా అని జర్నలిస్టులు ఈ సందర్భంగా ప్రశ్నించారు. నియోజకవర్గంలోని జర్మలిస్టులందరూ పత్రికా స్వేచ్ఛను కాపాడాలంటూ నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛను హరించడాన్ని కూటమి ప్రభుత్వం, పోలీసులు మానుకోవాలని జర్నలిస్టులు కోరారు. ఈ నిరసన అనంతరం మడకశిర తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న పెనుకొండ ఆర్డీఓ ఆనందకుమార్ కు వినతి పత్రం అందించి న్యాయం చేయాలని జర్నలిస్టులు కోరారు.

## నేల సారవంతంలో భూసార పరీక్షలు అత్యంత కీలకం

వజ్రకరూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త

నేలను సారవంతంగా ఉంచడంలో భూసార పరీక్షలు అత్యంత కీలకమని ఏడిఏ సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు భూసార పరీక్షల అవసరం దాని ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయానికి భూమి (నేల) ప్రధానమైనదని అయన అన్నారు. సాంకేతికతను వ్యవసాయ రంగానికి జోడించి అధిక దిగుబడును సాధించవచ్చు అన్నారు. నేల ఆరోగ్యంగా ఉన్నప్పుడే పంటలు బాగా పండుతా యన్నారు. సస్యరక్షణలో సురక్షితం గా పురుగుల మందులను ఉపయోగించడం ఎలా అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సాయిల్ శాంపుల్ కలెక్షన్, సాయిల్ శాంపుల్ టెస్టింగ్, జనరేషన్ ఆఫ్ సాయిల్ హెల్త్ కార్డ్స్ విద్యార్థులకు వివరించారు. సాయిల్ హెల్త్ కార్డు పోర్టల్, మొబైల్ అప్లికేషన్, నేల ఆరోగ్యం వ్యవసాయంలో దాని ప్రాముఖ్యత, సేఫ్ హ్యాండ్లింగ్ ఆఫ్ కెమికల్స్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుకర్, భూసార పరీక్ష కేంద్రం అధికారులు శ్రీనాథ్ రెడ్డి ,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిటిఎఫ్‌సిఆర్‌ఎ రెన్యువల్ చేయండి పేదలను ఆదుకోండి..

### వైయస్సార్ పార్టీ నాయకులు

మడకశిర టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త



కేంద్ర రైల్వే శాఖ మంత్రి సోమన్నకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వినతి

కేంద్ర రైల్వే, జలశక్తి శాఖల సహాయ మంత్రి సోమన్న మడకశిర పర్యటనకు విచ్చేసినప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు ఆనంద రంగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ భూభాగంలో వినతి పత్రం ఇవ్వడానికి అనుమతించకపోవడంతో సరిహద్దులోని కర్ణాటక ప్రాంతమైన చంద్రభావి వద్ద వినతిపత్రం అందించారు.అనంతపురం కేంద్రంగా కుల మత ప్రాంత లతో సంబంధం లేకుండా , శ్రీసత్యసాయి అనంతపురంజిల్లాలతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో వైద్యం, విద్య పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ క్రీడ, మహిళా సాధికారత మరియు పేదల గృహవసతి కోసం విశేషంగా కృషి చేస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ యొక్క ఎఫ్ సి ఆర్ ఏ (ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యువల్ వెంటనే చేయడానికి చొరవ తీసుకోవాలని కేంద్ర రైల్వే మరియు జలశక్తి శాఖల సహాయ మంత్రి వి సోమన్నను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందించారు. ఆర్.డి.టీ. సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్పిటల్స్ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందినీ కోవిడ్ సమయంలో ఈ ప్రాంతంలో పేదలకు వైద్యపరంగా కొండంత అండగానిలబడిందినీ పేర్కొన్నారు.ఇలాంటి సంస్థసేవలు ప్రజలకు దూరమవుతున్నాయి. ఈ విషయంలో అనంతపురం మరియు సత్య సాయి జిల్లాల రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ప్రజలు వివిధ రూపాల్లో ఉద్యమిస్తూ ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. ఈ విషయం లో జోక్యం చేసుకొని భారత హోం మంత్రిత్వ శాఖ నుండి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయించవలసింది గా ఆ వినతి పత్రంలో కోరారు. వినతి పత్రంతో పాటు ఆర్డిటి అందిస్తున్న సేవల గురించి 20 పేజీలు ఒక నివేదికను కూడా అందజేశారు.ఈ వినతి పత్రం అందించిన వారిలో మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు హనుమంతు,మేధావుల విభాగం అధ్యక్షుడు శివానంద,నాయకులు దేవరాజ్,హరిప్రసాద్,మైలారప్ప, నాగభూషణ్ రెడ్డి, రామకృష్ణ,ఆనంద్, టిడిపల్లి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్యంపై ప్రత్యేక చర్యలు

ధర్మవరంటౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త



24వ వార్డులో డ్రైనేజీలను శుభ్రం చేస్తున్న పారిశుద్యకార్మికులు

పట్టణంలోని పలు వార్డులలో పారిశుద్ధంపైమున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రధానంగా వార్డుల్లో ప్రతిరోజు ముగ్గురితో డ్రైనేజీలు శుభ్రం చేయడానికి ఇబ్బందిగా ఉంటే మున్సిపల్అధికారులుఅన్ని వార్డుల్లో ఉన్న కార్మికులను ఒక్కొక్కవార్డులో డ్రైనేజీలను శుభ్రం చేశారు. డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో దుర్వాసన వెదజల్లుతుండటంతో ఇబ్బందులు పడుతున్నట్టు స్థానికులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపారు. దీంతో పట్టణ పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు 24వ వార్డులో 23,24 వార్డుల కో ఆర్డినేటర్ మాధవరెడ్డి పారిశుద్యకార్మికులచేత డ్రైనేజీలను దగ్గరుండి శుభ్రం చేయించారు.

## మల్లాకాల్వ గంగమ్మను దర్శించుకున్న చిలకం

ధర్మవరంటౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త



మల్లాకాల్వ గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న జనసేననేత చిలకం మధుసూధన్‌రెడ్డి

పట్టణంలోని 295 వార్డులోగల డీఎల్ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన మల్లాకాల్వ గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠలో శుక్రవారం జనసేన రాష్ట్ర ప్రదాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకు న్నారు. ఉదయంఅమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలుచేశారు. అనంతరం అభిషేకాలు,అర్చనలు, వివిధరకాలపూజలతోపాటు హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి చిలకం మధుసూదన్రెడ్డి ప్రత్యేక పూజలు చేయించారు.

## తూముచెర్లలో శ్రీ కనకదాస విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ.

కనగానపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త



విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న కురుబ కులస్తులు

మండల పరిధి లోని తూముచెర్ల గ్రామంలో స్థానిక ఎంపీపీ స్కూలు దగ్గర శుక్రవారం కురబ కుల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటు కొరకు కురుబ కులస్తులు భూమి పూజ చేశారు. కురుబ సంఘం నాయకులు మాట్లాడుతూ తమ కుల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు గొప్ప సంగీత విద్వాంసుడు, కవి, వాగ్గెకారుడు అలాగే శ్రీకృష్ణునికి ప్రియమైన భక్తుడు అలాగే శ్రీ తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి కి ప్రియమైన భక్తుడని స్వామి పై ఎన్నో కీర్తనలు చేశాడని అలాగే ఆయన ఒక్క కురుబ కులానికే కాకుండా అన్ని కులాల వారిని చైతన్యం పరచిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుబ సంఘం నాయకులు తూముచెర్ల మల్లె హరి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ రామన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు మిడతల ముత్యాలు, డీలర్ చిట్ర ఈశ్వరయ్య, మల్లె రామాంజి, దుర్గమయ్య,పాతపాళ్యం శివయ్య, పెద్దన్న, రమేశ్, సూరన్న, వసికేరప్ప, నాగభూషణ, నారాయణస్వామి, ఆదెప్ప గ్రామంలోని కురుబ కులస్తులు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా మారెమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన

గుడిబండ అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని కేకాతి గ్రామంలో శ్రీ మారెమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అమ్మవారికి నవకళశ స్థాపన,నిత్యనిధి,ధేనుదర్శనము, హోమం, కక్షాగ్నిజ్వాల,తదితర పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు స్టేషనరీ పంపిణి

ధర్మవరంటౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త



సచివాలయ ఉద్యోగులకు స్టేషనరీని అందజేస్తున్న దాత గుడిపాటిసురేశ్

పట్టణంలోని కొత్తపేటలోని 35వ సచివాలయ లో ఉద్యోగులకు సేవలకు ఇబ్బందులుకల్గకుండా స్టేషనరీని దాత గుడిపాటి సురేశ్ శుక్రవారం అందించారు. సచివాలయ ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు దాత గుడిపాటి సురేశ్ సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది కోసం పెన్నులు, నాణ్యమైన పేపర్లు, ఫైల్స్ తదితర సామాగ్రిని అందజేశారు. దీంతో గుడిపాటిసురేశ్ కు సచివాలయ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ రాయపాటి శివ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో మరువలేని చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు



కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బలిజ కులస్తులు

సోమందేపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త

శుక్రవారం మండలం లోని గుడిపల్లి గ్రామంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి శ్రీసజ్జగంటి రంగనాథ స్వామి బలిజ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ చూసినా చెరువులు నగరాలు నిర్మించి తరతరాలకు చిహ్నాలుగా చరిత్రలో నిలిచిపోయే పనులను స్థాపించిన వ్యక్తి కృష్ణదేవరాలని తదితర ఆయన చేసిన సేవా కార్యక్రమాలపై గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల బలిజ సంఘం అధ్యక్షులు అశ్వర్థ, ఉపాధ్యక్షులు రమణప్ప. సిరివెళ ముద్దప్ప. రంగప్ప.దిజు లక్ష్మీనారాయణ.కూరాకుల నవీన్ కుమార్. కాపునాడు మహిళా ఇన్చార్జ్ సుమిత్రారాయల్. చేలూరు గంగాధర్ రాయల్, తి రామదాసు, తినరసింహమూర్తి. రామంజి, శ్రీనివాసులు, కిష్టప్ప చంద్ర, చంద్రమోహన, వెంకటరమణ స్వామి, తీరంగనాథప్ప, రమేష్. ఆకుల శ్రీనివాసులు. చిరంజీవి, తరుణ్, రమేష్, సోము, రంగనాథం, రంగప్ప, శంకరప్ప, నంజుండప్ప, శ్రీనివాసులు, బాలాజీ. హరీష్, విష్ణు, హేమంత్, సీనా, నారాయణ,బి లోకేష్ కొత్తూరు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మేడాపురంలో సిపిఆర్ అవగాహన కార్యక్రమం

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త



సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

మండల పరిధి లోని మేడాపురం గ్రామంలో శుక్రవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఆరోగ్య కార్యకర్తలు సిపిఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ రాధ మాట్లాడుతూ.. ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సిపిఆర్ చేసి ప్రాణాపాయము నుండి రక్షించవచ్చన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజా జీవితంలో అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అలాంటి వారికి సిపిఆర్ ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణాపాయ స్థితి నుండి బయటకు పడతారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తికి డెమో చేసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం పిహెచ్ఎ (ఎఫ్)సుజాత, ఎంపి హెచ్ఏ(ఎమ్)రామాంజనేయులు, ఆశా వర్కర్లు జె.నాగలక్ష్మి, ఏం.లక్ష్మిదేవితో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా యేసుక్రీస్తు శాంతి సువార్త

### సేవకులకు నిత్యవసర పంపిణీ

గుమ్మఘట్ట అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోనబావి గ్రామంలో పాస్టర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈసందర్భంగా వెంకటంపల్లి, పొబ్బర్లపల్లి కోడిపల్లి యేసు క్రీస్తు శాంతిసువార్త ప్రకటించడమైనది అందరికుటుంబాల్లో శాంతి సమాధానము దేవుడు అనుగ్రహించాలని పాప మానవాళి కొరకు యేసుక్రీస్తు ప్రభువు మరణించి మరి తిరిగి లేచాడని విశ్వసించిన వారికి సమాధానమును పరలోకమును దయ చేస్తాడని ప్రసంగీకులు ఏలియా తెలిపారు దేవుని కృపలో నిత్యవసర గిఫ్ట్స్ పంపిణీ చేయడం అయినది ప్రత్యేకంగా సేవకునికి ఆడియో బైబిల్ ఇవ్వడమైనది తెలంగాణ దైవజనులు సుధాకర్ నెహెమ్య ఆంధ్రయ ఆనంద్ రాజ్ మార్కు దానియేలు సదానందం జాషువా పరమేష్ మరియు దైవజనులు సురేష్ సంఘ నాయకులు జాన్ పాల్ కోఆర్డినేటర్స్ జాన్సన్ మత్తయి డేవిడ్ పాల్ జోసెఫ్ చందు ఇసాక్ మరియు సువార్తమ్మ పిలిప్పి లేట్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సాంకేతిక లోపంతో ఆగిన హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ నీటి పంపింగ్



హంద్రీనీవా కాలువకు గండి కొడుతున్న దృశ్యం

వజ్రకరూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త



వంక ద్వారా బయటకు వెళుతున్న హంద్రీనీవా కాలువనీరు

మండలంలోని రాగులపాడు వద్ద ఉన్న హంద్రీనీవా పంప్ హౌస్‌లో శుక్రవారం సాంకేతిక లోపం తలెత్తడంతో 12 పైపుల ద్వారా ఎత్తిపోస్తున్న నీటి పంపింగ్ దీంతో కాలువలలో నీటిమట్టం పూర్తిగా పెరిగిపోయింది. నీటిమట్టం పెరగడంతో రైతులు కాలువగట్టలపై వేసుకున్న మోటర్లు, స్టార్టర్ పెట్టెలు పూర్తిగా పాడయ్యాయి. గట్లకు ప్రమాదం ఏర్పడుతుందనే ఉద్దేశంతో హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు ఛాయాపురం ఎస్కేప్ ఛానల్ వద్ద కాలువకు గండికొట్టి నీటిని మళ్ళించారు. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

## సాయి సన్నిధిలో జీవనోపాధి పరికరాల పంపిణీ

పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :



వికలాంగునికి ట్రై సైకిల్ అందజేస్తున్న హాజరత్నాకర్

పుట్టపర్తి ప్రశాంతి నిలయం లోనిసాయి కుల్వంత్ సభా మండపంలో వెయ్యిమంది నిరుపేదలకు జీవనోపాధి పరికరాలను పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ సేవాదళ్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యసాయి సేవా సంస్థల ద్వారా ఒంటరితలలో వితంతువులు నిరుద్యోగ యువతకు సత్యసాయి సేవా సంస్థల ద్వారా శిక్షణ అందించారు. మహిళలకు కుట్టు మిషన్ గ్రైండర్ రింగ్ బ్యూటీషియన్ కోర్సులను నేర్పించడం జరిగింది. పురుషులకు ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, ఇటువంటి వృత్తులలో శిక్షణను అందించారు. శిక్షణను పూర్తి చేసుకున్న వారందరికీ శుక్రవారం సాయి సన్నిధిలో వారికి అవసరమైన కుట్టు మిషన్లు, గ్రైండర్లు, బ్యూటీషియన్ కిడ్స్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ కిట్లు, ట్రై సైకిల్లు, విద్యార్థులకు స్కాలర్షిప్ లను సత్య సాయి మహా సమాధి చెంత సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆజా రత్నాకర్, హిమ వాహిని అందించారు. ఈ సందర్భంగా సత్య సాయి సేవ సంస్థల హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్వర రావు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సాయి బోధనలతో వృత్తిపరమైన శిక్షణను అందించే వారికి ఉపయోగపడే పరికరాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా వారి వృత్తి పనులను చేసుకుని జీవనం సాగించుటకు దోహదపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు హైదరాబాదుకు చెందిన సేవాదళ్ సభ్యులు, సాయి యువత పాల్గొన్నారు.



జీవనోపాధి కిట్లను అందుకున్న సాయి భక్తులు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి.

అమరాపురం అక్టోబర్ 17 ప్రభాతవార్త




మాట్లాడుతున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ కోఆర్డినేటర్ అశోక్ . స్థానిక ఐకెపి కార్యాలయంలో శుక్రవారం సచివాలయ సిబ్బందికి కెనరా బ్యాంక్ మేనేజర్ సూర్య దేవా నాయక్, ఏపీఎం ముత్యాలప్ప అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కెనరా బ్యాంక్ కోఆర్డినేటర్ అశోక్, బ్యాంక్ మేనేజర్ సూర్య దేవా నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముద్ర ,పి.యం. ఈ.జి.. పి మరియు పి.ఎం.ఎఫ్.ఎం. ఈ. ప్రధానమంత్రి ఇన్సూరెన్స్, శ్రీనిధి, సి.ఐ.ఎఫ్. తదితర పథకాలను వ్యాపారస్తులకు. రైతులకు వీటిపై అవగాహన కల్పించాలని , ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఆయా గ్రామాలలో ప్రజలకు వివరించాలని వారు తెలిపారు.

## గురుకులంలో సెమిస్టరీ ద్వితీయ పాఠ్యపుస్తకాలు పంపిణీ

రొళ్ల అక్టోబర్ 17 ప్రభాతవార్త:



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ద్వితీయ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్,పాఠశాల ప్రిన్సిపల్ మైలారప్ప కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలకు ద్వితీయ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్లు ఎంఈఓ చెప్పారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు దస్త్రాలను పరిశీలించారు.ఉపాధ్యాయులతో ఎంఈఓ మాట్లాడుతూ..మండలంలోని అన్ని పాఠశాలలో ఆపార్ ఐడి 100 పూర్తి అయ్యేటట్లు ప్రధానోపాధ్యాయులు చొర చూపాలని సూచించారు.పదవ తరగతి విద్యార్థులు అందరూ పాఠ్య పుస్తకాలను శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రైతులకే రిజిస్ట్రేషన్ కాకినాడ సెజ్ అవార్డు భూములు...

మడకశిర టౌన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త.



జనసేన పార్టీ నాయకుడు వెంకటేష్ గుప్తా ఫైల్ ఫోటో.

కాకినాడ సెజ్ అవార్డు భూములను తిరిగి రైతులకే రిజిస్ట్రేషన్ చేయించేందుకు రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినపయింపుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చడం పట్ల మదకశిర నియోజ కవర్గం చిరంజీవి, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు, జన సైనికుడు తమ హర్షంవ్యక్తం చేసారు. శుక్రవారం మడకశిర పట్టణంలో విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నాయకుడు వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ కాకినాడసెజ్అవార్డు భూములను యథావిధిగా రైతులకే రిజిస్ట్రేషన్ చేయిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతులకు ఇచ్చిన హామీని అమలు పర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రత్యేకంగా చర్చించిన విషయం తెల్పిందేనన్నారు. కాకినాడ ప్రత్యేక ఆర్థికమండలి (సెజ్)పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిలబెట్టుకున్నారన్నారు. సెజ్ వరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా పవన్‌కళ్యాణ్ గౌరవ తీసుకొని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించడం శుభ పరిణామమన్నారు. దీంతో కాకినాడతీరంలోని తొండంగి, ఉప్పాడకొత్తపల్లి మండలాలపరిధిలో సుమారు 1,551మంది రైతులకు మేలు జరగనుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ కాకినాడ సెజ్ రైతులకు ఊరట కలిగించిన కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈమేలును రైతులు ఎన్నటికీమరచిపోలేరన్నారు. కాకినాడ సెజ్ కుభూములు ఇచ్చినభూముల్లో 2,180ఎకరాలను తిరిగి రైతులకుఇచ్చివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఎంతో అభినందనియమన్నారు. కాకినాడ సెజ్ పరిధిలో రైతులకు వెనక్కి ఇచ్చిన భూమి, తిరిగి వారి పేరు మీద రిజిస్ట్రేషన్ కాక సతమతం అవుతున్న విషయంపై దృష్టి సారించిన పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిచేస్తూ రైతులకు న్యాయం చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. సెజ్‌భూముల రైతులకు ఇచ్చినహామీని జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమలు దిశగా తమవంతు బాధ్యతగా పాటుపడుతున్న విషయం తెల్సిందేనన్నారు. ప్రభుత్వం కాకినాడ సెజ్‌భూముల రైతులకు స్టాంప్,రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులభూములు రైతులకు తిరిగి రిజిస్ట్రేషన్ చేసేలా ఆదేశాలు విడుదలచేసిన విషయం తెల్పిందేనని జనసైనికుడు వెంకటేష్ గుప్తా వివరించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని రోడ్డెక్కిన విద్యార్థులు

## రాస్తారోకోతో స్తంభించిన ట్రాఫిక్

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త



ఆర్టీసీ డిపో ముందు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థుల దృశ్యాలు



ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు ప్రధాన రహదారిపై వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. పాల్తూరు, హోన్నూరు, గోవిందవాడ, బల్లన్న గుడ్డం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళన నిర్వహించారు. బస్సు సౌకర్యం సరిగ్గా లేకపోవడం చేత తాము పాఠశాలలు, కళాశాలలకు సరైన సమయానికి చేరుకోలేకపోతున్నామని ఈ విషయమై ఇదివరకే అనేకమార్లు ఆర్టీసీ అధికారులకు విన్నవించినా వారు స్పందించలేదని విద్యార్థులు వాపోయారు. పాఠశాలలు, కళాశాలలు సమయానికి అనుగుణంగా ఆయాగ్రామాలకు బస్సుసౌకర్యం కల్పించాలని ఈసందర్భంగా వారు డిమాండ్‌చేశారు. విద్యార్థులఆందోళనతో ట్రాఫిక్ స్తంభించిన నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకొని విద్యార్థులను నచ్చజెప్పి ఆందోళన విరమింప చేశారు.

# వ్యవసాయ శిక్షణ కేంద్రానికి ఉరవకొండ ఆదర్శ రైతులు

## జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తరలిన 24 మంది రైతులు

ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త



జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమానికి తరలి వెళ్తున్న ఆదర్శ రైతులు

భారతదేశంలోనే అతిపెద్ద వ్యవసాయ యంత్ర శిక్షణా కేంద్రం ట్రాక్టర్ నగర్ కు ఉరవకొండ ఆదర్శ రైతులు 24 మంది శుక్రవారం తరలి వెళ్లారు. ఆత్మ (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) సహకారంతో జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి విడతలో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలో గ్రామానికి ఒక ఆదర్శ రైతు చొప్పున 24 మంది ఎక్స్పోజర్ విజిట్‌కు తీసుకెళ్లడం జరుగుతోందని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్ తెలిపారు. ఒకరోజు వ్యవసాయ యంత్ర శిక్షణలో భాగంగా ట్రాక్టర్ నగర్ లో యంత్ర పరికరాల నిర్వహణ, వ్యవసాయ సాంకేతికతతో నడిచే పద్ధతులను ప్రోత్సహించడానికి పరిశోధన, విస్తరణ, రైతులను ఏకీకృతంచేయడం ద్వారా వ్యవసాయ విస్తరణ సేవలను వికేంద్రీకరించడం ఆత్మ లక్ష్యమని ఆయన అన్నారు. ఇటువంటి శిక్షణ తరగతులు నిర్వహించటానికి జై కిసాన్ ఫౌండేషన్ ను సంప్రదించినందుకు ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మలత, ఏవో నరసింహులుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ సభ్యులు నాగమల్లి అక్రాంత్‌ఋషి, లావణ్య,రఘు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఎంఈఓ గోపాల్ నాయక్.

ధర్మవరం టౌన్ అక్టోబరు 17 ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ నిర్వహిస్తున్న ఎంఈఓ

చదువుతోపాటు క్రీడలు శరీర దృఢ త్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి అని మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పట్ట ణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ను వారు నిర్వహించారు. అనంతరం గోపాల్ నాయక్ మాట్లాడుతూ.... స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అనేది నిత్యజీవితంలో చాలా అవసరమని, శారీరక ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలిపారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో పాల్గొనాలని,, దానిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని తెలిపారు. మండల స్థాయి, డివిజన్ స్థాయిలో గెలుపొందు వారందరిని రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను రెండు భాగాలుగా పాల్గొనడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో ఏడు విభాగాలలో అండర్ 14 అండర్ 17 బాలురు బాలికలు, పాల్గొనడం జరిగిందన్నారు. ముఖ్యంగా వాలీబాల్, కోకో, కబడి ,చెస్ ,యోగ, షటిల్, బ్యాట్మింటన్ విభాగాలలో పోటీలు జరిపారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రామకృష్ణ, సుమన, మండల కోఆర్డినేటర్లు స్వప్న, సరళ, ఫిజికల్ డైరెక్టర్లు నాగేంద్రప్రసాద్, రఘునాథ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిషిపాఠశాలలో దీపావళి వేడుకలు

ధర్మవరంటౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త



రిషిపాఠశాలలో దీపావళిపండుగను జరుపుకుంటున్న విద్యార్థులు

పట్టణంలోని రిషి పాఠశాలలో దీపావళి వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు వృక్షాలంకార శోభిత దీపాలను తయా రు చేసి ప్రదర్శించా రు. పువ్వులతో రంగోళీలు వేశారు. అనంతరం పాఠశాల డీన్ బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... మన సనాతన సంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కరణ్ స్వరూప్ సింగ్, సీఏఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి, ఏఓ రంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో వాసవి మాత...

మడకశిర టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవీమాతకు శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య వాసవి యువత మహిళ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు ఘనంగా జరిగాయి. కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు లలితపారాయణం చేశారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో పూజలు ముగిసినట్లు ఆర్యవైశ్య మహిళ యువతి సంఘం వారు తెలిపారు.

# 21 నుండి రిలే నిరాహార దీక్షలు



మాట్లాడుతున్న నాయకులు

గుంతకల్లు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పట్టణంలో ఏర్పాటు చేసిన కార్పొరేట్ సెలూన్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21 నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు క్షవర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో కమిటీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. పట్టణ ఉపాధ్యక్షుడు అజయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ సాంప్రదాయ మంగళ వృత్తిని బతికించాలన్న ఉద్దేశ్యంతోనే రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నట్లు పేర్కొన్నారు. గత 45 రోజులుగా అన్ని ప్రజా సంఘాల మద్దతుతో వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అయితే అధికారులు ప్రజాప్రతినిధుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. దీంతో ఈనెల 21వతేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్షలు ప్రారంభిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ, నాయకులు సూరి, శివ, మురళి, శంకర్, నవీన్, అంజి, సురేంద్ర, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కెనెరా బ్యాంకు ఉద్యోగి శివకుమార్ మృతి



ప్రమాదంలో తలకు గాయమై మృతిచెందిన బ్యాంకు ఉద్యోగి శివకుమార్

సోమందేపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని మాగేచెరువు కేనెరా బ్యాంకులో పని చేస్తున్న బ్యాంకు ఉద్యోగి శివకుమార్ శుక్రవారం మరణించాడు, గురువారం రోజున మార్కెట్ లో సాయంత్రం కాలు జారీ పడిపోవడం తో తలకు బలమైన గాయం కావడంతో, వెంటనే శివకుమార్ ని, బంధువులు, మిత్రులు హుటాహుటిన బెంగుళూరు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందడం గ్రామంలో కుటుంబ సభ్యులు, మిత్రులు దుఖ్యాంత పరమయ్యారు.

# చేనేత ఇంద్ర కుటుంబానికి 5000 ఆర్థిక సాయం , జడ్పీటిసి డిసి అశోక్

సోమందేపల్లి అక్టోబర్ 17 ప్రభాత వార్త



అనారోగ్యంతో మృతి చెందిన చేనేత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని సప్తగిరి కాలనీలో శుక్రవారం చేనేత కార్మికుడు చంద్ర మృతి చెందాడు, ఎన్నో సంవత్సరాల నుండి చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు ఇంద్ర, చేనేత వ్యవస్థ కుంటూ పడడంతో పవర్లూమ్ మేస్త్రీగా జీవనం కొనసాగిస్తు ఉండేవాడు, అయితే కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించాడు మేస్త్రి, ఈ విషయం తెలుసుకున్న మండల వైసిపి జడ్పిటిసి డిసిఅశోక్ తక్షణ సాయం కింద ఆకుటుంబానికి 5000 రూపాయలు అందించారు, ఆయన మాట్లాడుతూ ఇంద్రా మాకుటుంబసభ్యుడు లాంటివాడుఅని,ఆయన మరణం తీరని లోటన్నారు తనవంతుసహాయంగా ఆకుటుంబానికి 5000 రూపాయలను సాయం అందించామన్నారు ఈ సందర్భంగా పట్టణ వైసీపీ పార్టీ ఉపాధ్యక్షుడు గట్టా మంజునాథ్, గట్టా బాబు, గట్ట మంజుల ఉన్నారు...

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సోమందేపల్లి హైస్కూల్ విద్యార్థులు



రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీకి ఎంపికైన విద్యార్థులు

సోమందేపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త

ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ అనంతలక్ష్మి కాలేజ్ లో జరిగిన స్విమ్మింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు సోమందేపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ విద్యార్థులు కె ప్రత్యూష, బినవీన్ కుమార్,హెచ్ హేమశ్రీ ,శ్రీ చరణ్ నైన్త్,టెన్త్ క్లాస్ విద్యార్థులు ఎంపికయ్యారు అదేవిధంగా డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు విద్యార్థులు ఎస్ సాధిక్, బి.రాకేష్,ఏ అశ్విని, నర్మదా నైన్త్, టెన్త్ క్లాస్ విద్యార్థులు ఎంపిక కావడం ఈ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని ప్రధానోపాధ్యాయులు కొండా రామాంజనేయులు, పీడీలు బాలాజీ నాయక్, రామారావు, అలివేలమ్మ, రమేష్ విద్యార్థులను అభినందించారు.

# రాయదుర్గం-తుమకూరు రైల్వే పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి వి.సోమన్న



పనులను పర్యవేక్షిస్తున్న కేంద్ర మంత్రి, ఇతర నాయకులు

పావగడ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

రాయదుర్గం-తుమకూరు పనులకు సంబంధించి పావగడ తాలూకాలోని పెద్దపల్లి రైల్వే స్టేషన్‌ను, పావగడ సమీపంలో జరుగుతున్న రైల్వే పనులను కేంద్ర రైల్వే శాఖ, జలవనుల శాఖామంత్రి వి.సోమన్న శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2026కు పావగడకు రైలు వచ్చే విధంగా పనులను త్వరితగతిన ముగిస్తామని 2027కు రాయదుర్గం-తుమకూరు రైల్వే పనులను పూర్తి చేసి తుమకూరుకు రైలు వచ్చే విధంగా చేస్తామన్నారు. కే రాంపురం గ్రామస్తులు రైల్వే స్టేషన్‌కు కే రాంపురం రైల్వే స్టేషన్‌గా నామకరణం చేయాలని వినతి పత్రాన్ని అందించగా కేంద్రమంత్రి స్పందిస్తూ పెద్దపల్లి కేరాంపురం రైల్వే స్టేషన్‌గా నామకరణం చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈయన వెంట స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్, బిజెపి రాష్ట్ర నాయకుడు సూదులకుంట శివప్రసాద్, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బత్తినేని నాని , పావగడ మాజీ మున్సిపల్ చైర్మన్ శంకర్ రెడ్డి, అన్నదానపుర జయరాం తదితరులున్నారు.

# 4వ రోజుకు చేరిన సామూహిక దీక్షలు

గుంతకల్లు, అక్టోబర్ 17 ప్రభాతవార్త



దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న నైరుతిరెడ్డి

పట్టణ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక దీక్షలు శుక్రవారం 4వ రోజుకు చేరాయి. దీక్షలకు వైఎస్ఆర్‌సిపి సంఘీభావం ప్రకటిం చింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చి ఉంటే ఈపాటికి ఫ్లైఓవర్ బ్రిడ్జిలు పూర్తి అయ్యేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం వల్ల సమస్యలు రెట్టింపు అయ్యాయని పేర్కొన్నారు. అలాగే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కూడా సంఘీ భావం ప్రకటించింది. డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ పట్టణ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. శివారు కాలనీల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. దీక్షలో పాత గుంతకల్లుకు సంబంధించిన కార్యకర్తలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు, మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్‌ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, నాయకులు దేవేంద్ర, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో ఎంఆర్‌పిఎస్ ధర్నా

గుత్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త



ఎంఆర్‌పిఎస్ నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ గుత్తి పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం ఎదురుగా శుక్రవారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దాడికి పాల్పడిన లాయర్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ పుణ్యవతికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుబ్బారావు, హరగోపాల్, కదిరప్ప, మంజునాథ్,ఈరన్న,అయ్యప్ప,చంద్ర, లక్ష్మినారాయణ, నగేష్, చలపతి, ఓబులేసు, సూరి, సుధీర్, రవి, పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ఎపిఓ జగదీష్

గుడిబండ అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కార్యాచరణను ఈ నెల మూడవ శనివారం అక్టోబర్ 18 తేదీన జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని"శుభ్రమైన గాలి"అనే అంశంపై దృష్టిపెట్టి ప్రజలకు వాయుకాలుష్యాన్ని తగ్గించడం, సంబంధిత ఆరోగ్య సమస్యల నివారణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రజలు పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండిస్తూ నిరసన





తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

గుంతకల్లు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఏపి ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులు జరగడం బాధాకరమన్నారు. జస్టిస్ గవాయిపై దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా గౌరవాధ్యక్షులు నరసింహులు మాదిగ, నాయకులు బాలాంజనేయులు, మోహన్, మంజునాథ్, రమేష్, నక్కలదొడ్డి జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు మిస్సింగ్ కేసును చేదించిన రూరల్ పోలీసులు

## బాలుడుని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు





బాలుడు వివరాలను తెలుపుతున్న సీఐ శేఖర్.

అనంతపురం రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

బాలుడు మిస్సింగ్ కేసును చేదించి బాలుడుని అతని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని ఆనంతపురము రూరల్ సీఐ శేఖర్ తెలిపారు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూఈనె ల11వతేదీసాయంత్రము 5 గంటల సమయంలో కోడిమి, దర్గా కొట్టాలకు చెందిన, వేణు మూడవ కొడుకు అయిన తలారిరామాంజినేయులు, 10 సం,ల గల బాలుడు ఉరవకొండ లో ఉన్న ప్రభుత్వ హాస్టల్ లో 4 వ తరగతి చదువుతూ దసరా సెలవల సందర్భంగా తన రెండవ అన్న నరసింహ తో పాటు ఇంటికి వచ్చి తిరిగి హాస్టల్ కు వెళ్ళేటపుడు నేను హాస్టల్ కు వెళ్ళను అని బస్ లో ఏడుస్తూ ఉండగా తన పెద్ద అన్నఈశ్వర్ తనను రాచనపల్లి లో ఉన్న దర్గా కొట్టాలకు వెళ్ళే రోడ్డు వద్ద రామాంజినేయులు ను దింపి ఇంటికి పొమ్మని చెప్పగా ఇంటికి వెళ్లలేదని రాబడిన పిర్యాదు మేరకు ఈ నెల 12.న అనంత రూరల్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 230 /2025 బాలుడుమిస్సింగ్, కేసు నమోదు చేయడమైనదని .బాలుడు మిస్సింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే ఛేదించాలని జిల్లా ఎస్పీ ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు పర్యవేక్షణలో సి.ఐ శేఖర్ ఆధ్వర్యంలో కనపడకుండా పోయిన బాలుడి కోసము నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలనురంగంలోకిదింపి అనంతపురము బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రి, మరియు అనంతపురము చుట్టుపక్కల ఉన్నఅన్నిముఖ్యప్రదేశాలలోనూ, చుట్టుపక్కలగ్రామాలు మరియుఉరవకొండచుట్టుపక్కలతీవ్రమైనగాలింపుచర్యలు చేపట్టడముతో కనపడకుండా పోయిన బాలుడి గురించి అన్ని వార్తా పత్రికలలోనూ, ఎలక్ట్రానిక్ మీడియా లోనూ, అన్నిసామాజికమాధ్యమలలోనూ విస్తృతముగా ప్రచారము చేయడమువలన,కనపడకుండాపోయినతలారిరామాంజినేయులు వజ్రకరూరు మండలం, కమలపాడు గ్రామములో రామాంజినేయులు అనే వ్యక్తి ఇంటి వద్ద ఉన్నాడని పక్క సమాచారం రావడం తో ప్రత్యేక బృందము అక్కడికి వెళ్ళి బాలుడిని గుర్తించి ఆ బాలుడిని అతని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు పర్యవేక్షణలో బాలుడు కేసునుఛేదించినఅనంతపురము రూరల్ పోలీస్ స్టేషన్ సి.ఐ శేఖర్ మరియు వారి బృందాన్ని అభినందించారు.

# ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన డి యల్ పీ ఓ విజయ్ కుమార్




ఇంటి ఇంటి చెత్త సేకరణ పనులను పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, అక్టోబర్ 17ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామపంచాయతీ లో నివసించే ప్రజలందరూ తడి పొడి చెత్త వేరువేరుగా ఇచ్చి సహకరిం చి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని డి యల్ పీ ఓ విజయ్ కుమార్ కోరారు. ఇటుకలపల్లి గ్రామంలో పంచాయతీ కార్మికులు చేపడుతున్న ఇంటింటి చెత్త సేకరణ పనులను డి యల్ పీ ఓ విజయ్ కుమార్,గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునతోకలసిఉదయాన్నేవెళ్లిపరిశీలించారు. ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రతి ఇంటి నుంచి పంచాయతీ కార్మికులు ప్రతిరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అందులో నిలువచేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలోపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించినది...రాయలవారే"..!!

- దళితులను దండ నాయకులను చేసిన ఘనత...శ్రీకృష్ణదేవరాయలు - విజయనగర్‌కాలనీలో...శ్రీకృష్ణదేవరాయలు 496వ వర్ధంతి వేడుకలు - రాయల యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు - ఫిబ్రవరి 16న జయంతి, ఆగస్టు 7న పట్టాభిషేక మహోత్సవం, అక్టోబర్ 17న వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి





విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సంఘ నేతలు ,సమావేశంలో మాట్లాడుతున్న చరిత్ర పరిశోధకులు మైనాస్వామి

గోరంట్ల, అక్టోబర్ 17 ప్రభాతవార్త



వర్ధంతి కార్యక్రమాలకు హాజరైన మండల బలిజ సంఘం నేతలు.

విజయనగర సామ్రాజ్యంలో అప్పటివరకు అమలులో ఉన్న వివాహపన్నును పూర్తిగా రద్దు చేయడం చేతివృత్తుల వారికి పన్నుల శాతాన్ని తగ్గించడం వంటి చర్యలతో ప్రజలపై పన్నుల భారాన్ని శ్రీకృష్ణదేవరాయలు తగ్గించారని చరిత్రకారుడు మైనాస్వామి తెలిపారు. రాయలవారి 496వ వర్ధంతి సందర్భంగా గోరంట్ల విజయనగర్ కాలనీలో రాయల యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యంలో వివాహపన్ను అమలులో ఉన్న సంగతిని వేగుల ద్వారా తెలుసుకున్న శ్రీకృష్ణదేవరాయలు తక్షణం వివాహ పన్నును రద్దు చేస్తున్నట్టు ప్రకటిస్తూ మడకశిర దగ్గర గల ఆగళిలోని శంకరేశ్వర ఆలయంలో, మదనపల్లి వద్ద ఉన్న రంగసముద్రం పొలాల్లో, ప్రొద్దుటూరు రామేశ్వరాలయం తదితరచోట్ల శాసనాలను 1510లో రాయించినట్టు చరిత్రకారుడు తెలిపారు. రాజ్యంలోని వేలాది దేవాలయాలకు లక్షలాది ఎకరాల భూములను ఎటువంటి పన్నులను చెల్లించనవసరం లేకుండా దానం చేసినట్టు మైనాస్వామి శాసనాలతో సహా వివరించారు. ప్రముఖ దేవాలయాలకు ఒక్కో గుడికి వజ్ర వైడూర్య బంగారు ఆభరణాలతో పాటు1000 గోవులను శ్రీకృష్ణరాయలు దానం చేశారని, వ్యవసాయాభివృద్ధి కోసం నదులకు ఆనకట్టలను నిర్మించడం, కాలువలు తవ్వించడం చెరువులను కట్టించడం వంటి ప్రజోపయోగ పనులను చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని మైనాస్వామి పేర్కొన్నారు. కాగా ఫిబ్రవరి 16న రాయలవారి జయంతి, ఆగస్టు 7న పట్టాభిషేకోత్సవం మరియు అక్టోబర్ 17న వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పలువురు వక్తలు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ డైరెక్టర్ సోమశేఖర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం, సర్పంచు నరసింహమూర్తి, ఐటిడిపి డాన్స్ బాలాజీ, నరేంద్ర, కమలాకర్, బూదిలి శ్రావణ్, పులేరు హరి తదితరులు రాయలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టెక్స్ టైల్ లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, డాక్టర్ రామయ్య, బజాజ్ రమేష్, మఠం శ్రీనివాసులు, కిషోర్ రాయల్, డిష్ శ్రీనివాసులు, పొగాకు సుబ్రమణ్యం, పొగాకు హరి, గాజుల రమేష్, పసుపులేటి శ్రీనివాసులు, కమ్మలవాండ్లపల్లి శ్రీనివాసులు, చిన్నా రాయల్, గాజులవాండ్లపల్లి వేణుగోపాల్, చంద్రశేఖర్, గుంటిపల్లి నగేష్, ఈశ్వరయ్య, చౌడేశ్వరికాలనీ శ్రీనివాసులు, కరావులపల్లి మహేష్, కమ్మవారిపల్లి బాలకృష్ణ, బాచన్నపల్లి కృష్ణమూర్తి, నవీన్, బాలు, ఎల్ఐసి గోపి, తదితరులు పాల్గొన్నారు.

